## నక్షత్ర, గ్రహానుకూలతా సిద్ధిప్రద
## గోదావరి పుష్కర ప్రయుక్త పంచాహ్నిక, పంచకుండాత్మక బ్రహ్మయజ్ఞము
## 17-7-2015 నుండి 21-7-2015 వరకు

| | | |
|---|---|---|
| జులై 17 | ఉ॥ | శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారికి పూర్ణకుంభ స్వాగతం అంకురారోపణ, అరణి మంథనము, అగ్ని ప్రతిష్ఠ |
| | ఉ॥ 7గం.లకు | సేవాకాలం, తీర్థగోష్ఠి, శాంతిసుందర పారాయణము |
| | ఉ॥ 10 గం.లకు | గోపూజలు |
| | మ॥ 12 గం.లకు | నిత్య పూర్ణాహుతి, తదియారాధన, సాంస్కృతిక కార్యక్రమాలు |
| | సా॥ 5.30గం.లకు | విష్ణు సహస్రనామ పారాయణము, పెద్దల శ్రీసూక్తులు, శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామివారి ప్రవచనము |
| | సా॥ 6 గం.లకు | సామూహిక అష్టోత్తర పూజలు (శ్రీరామ, శ్రీకృష్ణ, శ్రీవేంకటేశ్వర లక్ష్మి, శ్రీరామానుజ అష్టోత్తర పూజలు) |
| | సా॥ 7 గం.లకు | హవన కార్యక్రమములు, పూర్ణాహుతి, ప్రసాదగోష్ఠి. |

### విశేష కార్యక్రమాలు

21-07-2015 మహాపూర్ణాహుతి

### కైంకర్య వివరాలు

| | |
|---|---|
| మహారాజ పోషకులు | రూ. 50,000/- ఆపైన |
| 5 రోజుల బ్రహ్మ యజ్ఞ ఉభయదారులు / పుష్కర యాజమాన్యం | రూ. 25,000/- |
| గోదానం | రూ. 25,000/- |
| 5 రోజుల బ్రహ్మ యజ్ఞ ఉభయదారులు | రూ. 11,000/- |
| ఒక రోజు నక్షత్ర యాగం | రూ. 11,000/- |
| ఒక రోజు యాజమాన్యము / నక్షత్ర యజ్ఞం | రూ. 5,000/- |
| ఒక రోజు గోపూజ | రూ. 500/- |
| ఒక రోజు అష్టోత్తరాలు | రూ. 250/- |

ఉదారులైన మీరు మీ కైంకర్యములను ధన, ద్రవ్య, సేవ రూపాలలో సమర్పించి శ్రీలక్ష్మీనారాయణుల అనుగ్రహాన్ని, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి వారి మంగళాశాసనములను పొంది తరించవలసిందిగా ఆహ్వానిస్తున్నాము.

**వికాస తరంగిణి మరియు**
**గోదావరి పుష్కర ప్రయుక్త బ్రహ్మయజ్ఞ కమిటి**

20-9, శ్రీమన్నారాయణపురం, చెన్నూరు గేట్, గోదావరి రోడ్, మంచిర్యాల
వివరాలకు : మంచిర్యాల - 9849389080, 9441712109,
హైదరాబాద్ - 9490077818 9391392191, 9849448201

శ్రీమతే నారాయణాయ నమః | జై శ్రీమన్నారాయణ | శ్రీమతే రామానుజాయ నమః

పరమహంస పరివ్రాజకులు
**శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారి**
ప్రత్యక్ష పర్యవేక్షణలో
మంచిర్యాల వికాసతరంగిణి ఆధ్వర్యములో

## సర్వారిష్ట శాంతి, నక్షత్ర, గ్రహానుకూలతా సిద్ధిప్రద
# గోదావరి పుష్కర ప్రయుక్త బ్రహ్మయజ్ఞము



తేది
17-7-2015
నుండి
21-7-2015
వరకు

వేదిక
శ్రీమన్నారాయణపురం
పద్మనాయక కళ్యాణ
మండప ప్రాంగణం
గోదావరి రోడ్
మంచిర్యాల

తరలిరండి ! తరించండి !!

**వికాస తరంగిణి**
**గోదావరి పుష్కర ప్రయుక్త బ్రహ్మయజ్ఞ కమిటి**

## జై శ్రీమన్నారాయణ !

ప్రియ భగవద్బంధువులారా !

**పౌష్కరా సన సంసేవ్య చరణ: పుష్కరేక్షణా ।**
**సింహస్థ గురు సంప్రాప్త పుష్కరే శుభదో వతు ॥**

**12** సంవత్సరాలకు ఒకసారి పుణ్య నదులకు కలిగే పుష్కరాలు భారతీయ ఆస్తిక లోకానికి విశేషోత్సవాలు. గురుడు సింహస్థుడైనపుడు కలిగే గోదావరీ పుష్కరం అశ్వమేధాది మహాక్రతు ఫలదాయకమని మనం విశ్వసిస్తాం. ఆ రోజులలో గోదావరీ తీరాన శుభకర్మాచరణములో జీవితం సుసంపన్నం చేసుకుంటాం. మూడు కోట్ల ఏభై తీర్థాలలో పుష్కర పురుషుడు గోదావరిలో ప్రవేశించి ఉండే మహోత్సవ శుభసమయం పుష్కరాలు.

ఈ సంవత్సరం జూలై 14, 2015 నుండి 12 రోజులు గోదావరి పుష్కరాలను శ్రీ మత్పరమహంస పరివ్రాజకులు **శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి** వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరుపుకోనున్నాం. పవిత్ర గోదావరి తీరాన మంచిర్యాల పట్టణం, గోదావరి రోడ్‌లోని పద్మనాయక కళ్యాణమండప ప్రాంగణం, శ్రీమన్నారాయణపురంలో **"సర్వారిష్ట శాంతి నక్షత్ర గ్రహానుకూలతా సిద్ధిప్రద పంచాహ్నిక, పంచకుండాత్మక గోదావరి పుష్కర ప్రయుక్త బ్రహ్మ యజ్ఞమును** నిర్వహిస్తోంది మన **మంచిర్యాల వికాసతరంగిణి.**

**శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్‌స్వామి** వారితో పాటు **శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి వారు, శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథరామానుజ జీయర్ స్వామి వార్లు** అన్వయించి మనలను అనుగ్రహించనున్నారు.

ఈ సందర్భముగా ప్రతీరోజూ చతుర్వేద పారాయణములు, పెద్దలచే ప్రవచనములు, సాంస్కృతిక కార్యక్రమాలు, వేలాది మందికి తధీయారాధనలతో పుష్కరాలు వైభవాన్ని సంతరించుకోనున్నాయి.

పంచాంగ కర్తల కథనం ప్రకారం ఈ ఏడాది వృశ్చికరాశితో శనిగ్రహం చేరి వుందట! దీనివల్ల 12 రాశులలో 7 రాశుల వారికి రకరకాల ఇక్కట్లు వస్తాయట. పాలకులు, ప్రజలూ కూడా ఎన్నెన్నో సమస్యలనెదుర్కొంటారట. ఈ సంవత్సరం అంత సుఖప్రదంగా ఉండబోదని వారి సూచన.

ప్రార్థన, పూర్తి విశ్వాసంతో చేస్తే భగవంతుణ్ణి కరిగిస్తుంది. ప్రకృతికి పుష్టినిస్తుంది. ప్రాణికోటికి ప్రశాంతతను ఇస్తుంది. మనకి శుభాలను అందిస్తుంది. దేశానికి సంపదలనిస్తుంది. దైవానికి, ధర్మానికి బలాన్నిస్తుంది. అందుకే ఈ **"శాంతిసుందరం."**

లోక క్షేమాన్ని కోరుతూ **శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి** వారే స్వయంగా ఈ ఉగాది నుండి రాబోయే దుర్ముఖి నామ సంవత్సరం వరకు దీక్షగా **"మహా సప్త సర్గ సుందరకాండ"** పారాయణ చేస్తున్నారు. భక్తుల కోరికపై వారి నక్షత్ర గ్రహశాంతికై 180 రోజుల పాటు శ్రీవారే స్వయంగా పారాయణ చేయటం మనందరి అదృష్టం.

| | |
|---|---|
| **మొదటిభాగం** | **1-5-2015 నుండి 8-7-2015 వరకు దివ్య సాకేతం, జీవా ప్రాంగణం, శ్రీరాముని సన్నిధిలో 68 రోజులు** |
| **రెండవ భాగం** | **సార్థత్రికోటి దేవతా సాన్నిధ్యంలో గోదావరి పుష్కరాలలో మూడుచోట్ల 12 రోజులు (మంచిర్యాలతో సహా)** |
| **మూడవ భాగం** | **శ్రావణపూర్ణిమ కార్తీక మాసం వరకు దివ్య సాకేతం, జీవా ప్రాంగణం, శ్రీరాముని సన్నిధిలో 108 రోజులు జరుగుతాయి.** |

అన్ని శాంతులలోను ఇది విశిష్టమైనది కనుక దీనికి **"శాంతి సుందరం"** అని పేరు. ఈ పుష్కర ప్రయుక్త బ్రహ్మ యజ్ఞాది కార్యక్రమాలలోజరిగే పారాయణంలో నక్షత్ర, గ్రహ శాంతి జరిపించుకొనేవారు తప్పక పాల్గొని **శ్రీలక్ష్మీనారాయణుల అనుగ్రహాన్ని, శ్రీశ్రీశ్రీ జీయర్ స్వాముల** మంగళాశాసనములను పొంది తరించవలసినదిగా సాదరంగా ఆహ్వానిస్తున్నాము.

**సర్వదేవతలకు నిలయము గోమాత. గోమాత పూజ, గోదానము అధిక ఫలాన్నిస్తుంది.**
**ఇట్టి ఈ కార్యక్రమాన్ని పుష్కరాలలో జరుపుకుందాం.**

